సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకులు

వసంత్ వ్యాలీ పాఠశాలలో..

బ్లూబెల్స్ పాఠశాలలో...

ఒక్కేసి పువ్వేసి చందమామా..

- విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు
- ఉత్సాహంగా ఆడిపాడిన విద్యార్థినులు, ఉపాధ్యాయినులు

హుజూరాబాద్ రూరల్: ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో..

బతుకమ్మ వేడుకల్లో సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు

కమాన్‌చౌరస్తా/ తిమ్మాపూర్/ రూరల్/ చొప్పదండి/ కొత్తపల్లి/ హుజూరాబాద్ టౌన్/ రూరల్/ జమ్మికుంట/ ఇల్లందకుంట/ సైదాపూర్/ వీణవంక/ గన్నేరువరం/ శంకరపట్నం/ గంగాధర/ మానకొండూర్ రూరల్/చిగురుమామిడి/రామడుగు, అక్టోబర్ 1: జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా నిర్వహించారు. నగరంలోని పాఠశాలలు, కళాశాలల్లో బతుకమ్మలను పేర్చి, సాయంత్రం విద్యార్థినులు, ఉపాధ్యాయినులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ ఆడారు. ఇందులో భాగంగా, నగరంలోని పారమిత, సిద్ధార్థ, వివేకానంద విద్యానికేతన్, బ్లూబెల్స్, కాకతీయ, వసంత్ వ్యాలీ, సాధన పాఠశాలలతోపాటు, స్నేహ ఒకేషనల్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. తీగలగుట్టపల్లి, కరీంనగర్‌లోని పారడైజ్, సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్(సీబీఎస్) పాఠశాలల్లో విద్యా సంస్థల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లి దండ్రులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కరీంనగర్‌లోని 8వ డివిజన్ అలుగునూర్‌లోని సుబోధి పాఠశాలలో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మ ప్రాముఖ్యతను పాఠశాల ప్రిన్సిపాల్ రాధ విద్యార్థులకు వివరించారు. హుజూరాబాద్ టౌన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వాగ్దేవి డిగ్రీ కళాశాల, కొత్తపల్లి మండలం ఆసీఫ్‌నగర్ జడ్పీహెచ్ఎస్, ఎలగందుల పాఠశాల, ఇల్లందకుంట మండలం కనగర్తి ప్రభుత్వ పాఠశాల, సైదాపూర్ మండలంలోని ఆకునూర్, వెన్నంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మండలకేంద్రంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్, వీణవంక మండలం ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల, వీణవంకలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, గన్నేరువరం మండలం గుండ్లపల్లి ఎస్ఆర్‌కే పాఠశాల, తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంగాధర మండలంలోని వివేకానంద, ఎస్ఆర్ ప్రైమ్, సురభి, నరేంద్ర పాఠశాలలు, గంగాధర ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మానకొండూర్ మండలం లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ ఆడారు. హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలకు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. నిలువెత్తు బతుకమ్మను పేర్చి, గౌరీ దేవికి పూజతో సంబురాలను ప్రారంభించారు. రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో, వాక్స్‌పాప్ పాఠశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ ఓదెలుకుమార్, అధ్యాపకులు, వాక్స్‌పాప్‌లో కరస్పాండెంట్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని కేజీబీవీ, మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. చిగురుమామిడిలోని డార్విన్ స్కూల్‌లో కరస్పాండెంట్ కొంపెల్లి సమ్మిరెడ్డి, బొమ్మనపల్లి విన్‌డమ్ పాఠశాలలో కరస్పాండెంట్ సంపత్, ఇందుర్తిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో అప్పాల సమ్మయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ విశిష్టతను పురాణ గాథ ద్వారా విద్యార్థులకు వివరించినట్లు పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భాషబత్తిని ఓదెలు కుమార్ తెలిపారు. గాగిరెడ్డి పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాల సందర్భంగా ఈగల్స్ ట్రస్ట్ కరీంనగర్ ఆధ్వర్యంలో కోలలు వితరణ చేయగా, ఎంఈవో పావని విద్యార్థుల తల్లులకు పంపిణీ చేశారు. తిమ్మాపూర్‌లోని ఎస్ఎస్ఆర్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్లు బర్మయ్య, జితేందర్, పలు పాఠశాలల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని విన్నర్స్ విద్యాలయంలో జరిగిన వేడుకల్లో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శైలజ, విన్నర్స్ విద్యాలయం కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో వేడుకల్లో భాగంగా విద్యార్థినులు గౌరీదేవిని పూజించి, కోలాటమాడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకతీయ టెక్నో పాఠశాలలో..

అలుగునూర్‌లోని సుబోధి పాఠశాలలో..

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి తొమ్మిది, 11వ తరగతుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.మంగతాయారు ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, పదో తరగతి చదువుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని విద్యార్థులు పైతరగతుల్లో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష 2025 ఫిబ్రవరి 2న ఉంటుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు విస్తృతావగాహన కల్పించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 1: ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు విస్తృతావగాహన కల్పించాలని, ప్రతి నెలా నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజున కూడా వీటి గురించి వివరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల నమోదు, వాటి పురోగతి, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందించాల్సిన పరిహారంపై కమిటీ సభ్యులతో చర్చించారు. 2022-23 సంవత్సరాలకు సంబంధించి ఇప్పటివరకు 119 మంది బాధితులకు రూ.75.02 లక్షలు అందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరాల్లో నమోదైన కేసులకు సంబంధించి మరో 233 మందికి రూ.1.30 కోట్లు అందించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు నమోదవుతున్నాయో గుర్తించి, ఆ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నాగేలేశ్వర్, ఆర్డీవోలు మహేశ్, రమేశ్‌బాబు, డీఆర్‌వో పవన్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, అట్రాసిటీ కమిటీ సభ్యులు మేడి మహేశ్, ఎలుక ఆంజనేయులు, తడగొండ నర్సింబాబు, లకవాత్ రవి, కుల్దీప్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో మంగళవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ అధ్యక్షతన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కరీంనగర్ జిల్లా డీఎస్పీ ఉపేందర్ హాజరై, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలు నిల్వ చేసినా, రవాణా చేసినా, తయారు చేసినా 20 ఏండ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఈశ్వరయ్య, సమన్వయకర్త, అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ యోగేశ్ పుండలిక్, టౌన్ సీఐ తిరుమల్ గౌడ్, యాంటీ నార్కోటిక్స్ కరీంనగర్ హెడ్ కానిస్టేబుల్ ఎం పరశురాం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించాడని ఒకరిపై ఫిర్యాదు

గంగాధర, అక్టోబర్ 1 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అంబేద్కరిస్టులతోపాటు ముస్లిం మహిళలను అవమానించేలా వాట్సాప్ గ్రూపులో పోస్టు పెట్టిన దేశెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తిపై గంగాధర అంబేద్కర్ సంఘం సభ్యులు మంగళవారం గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ రాసిన పాకిస్థాన్ ఆర్ పార్టీషన్ ఆఫ్ ఇండియా పుస్తకంలోని సమాచారాన్ని వక్రీకరిస్తూ శ్రీనివాస్ పోస్టు పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీనివాస్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, అక్టోబర్ 1: నగరంలోని 11కేవీ బ్యాంకు కాలనీ ఫీడర్‌లో పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నందున బుధవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బ్యాంకు కాలనీలో కొంత ప్రాంతం, మెహిఫిల్ బార్ వెనుక ప్రాంతం, అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్, వావిలాపల్లెలో కొంత ప్రాంతానికి విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లయ్య యాదవ్

తెలంగాణచౌక్,అక్టోబర్1: కరీంనగర్ జిల్లా వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా బండి మల్లయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ నాయకులు మంగళవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సంపత్, కోశాధికారిగా అంజయ్య, ఉపాధ్యక్షులుగా సంపత్‌గౌడ్, మహేందర్, మండల కుమార స్వామి, సహాయ కార్యదర్శులుగా కనకరాజు, సిద్ధప్ప, పత్యం కుమారస్వామి ఎన్నికయ్యారని వెల్లడించారు.

నిత్యావసర ధరలను తగ్గించడంలో కేంద్రం విఫలం

శంకరపట్నం, అక్టోబర్ 1: నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బీ ప్రసాద్ విమర్శించారు. మంగళవారం కొత్త గట్టు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ అమలు, కౌలు, వ్యవసాయ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తమ పార్టీ సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. ఇక్కడ సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు వెల్మరెడ్డి రాజిరెడ్డి, సంకరి సంపత్, రాయికంటి శ్రీనివాస్, పిట్టల తిరుపతి, సారంగపాణి ఉన్నారు.

ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తా: మంత్రి పొన్నం

కలెక్టరేట్, అక్టోబర్ 1 : జిల్లాలోని ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ముస్లిం మైనార్టీలకు కల్పించాల్సిన సౌకర్యాలపై మంగళవారం సచివాలయంలో ఆశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మైనార్టీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు మతపెద్దలు, నాయకులు చొరవ చూపాలన్నారు. వక్ఫ్ భూములు గుర్తించి, వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒటెత్తుల్లా కొత్వాల్, మైనార్టీ నాయకులు అబూబాకర్ ఖాలీద్, ఫసియుద్దీన్ నవాబ్, మజర్ మొహియుద్దీన్, సాజిద్, అబ్బాస్‌షమీ పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

కార్పొరేషన్, అక్టోబర్ 1 : దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు 35 డివిజన్ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 1: పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పోస్ట్ మాస్టర్ మహేందర్ ఘనంగా సత్కరించారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు కాంతమ్మ, లూల, పద్మ, పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

గంగాధర, అక్టోబర్ 1: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు, ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ, అధ్యాపకులు గోపాల్, ఇందూర, ఇందిర, రాజమహేంద్, రాజు, మహేశ్వర్, సురేశ్, రాజు, రాధాకృష్ణ, దీప, విద్యార్థులు పాల్గొన్నారు.

'రాసపల్లి'పై రౌడీషీట్

జమ్మికుంట, అక్టోబర్1: బ్లూకోల్ట్స్ సిబ్బందిపై తిరగబడి విధులకు ఆటంకం కలిగించడం, ఇసుక అక్రమ రవాణా, తదితర కేసుల్లో నిందితుడిగా ఉన్న రాసపల్లి తిరుపతి అలియాస్ వెంకటేశ్‌పై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు పట్టణ సీఐ వీ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన తిరుపతి(వెంకటేశ్) ఇసుక అక్రమ రవాణా చేస్తుంటాడు. ఇతడిపై గతంలో పలు కేసులు ఉన్నాయి. కాగా, గత నెల 30న బ్లూకోల్ట్స్ సిబ్బంది శ్రీనివాస్, జలీల్ పెట్రోలింగ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ టెంపుల్ వద్ద ఇసుక ట్రాక్టర్లు కనిపించాయి. సిబ్బంది ఆన్‌లైన్ పత్రాలు చూపించాలని ట్రాక్టర్ యజమానిని అడిగారు. దీంతో వాహనం యజమానికి తిరుపతి(వెంకటేశ్), తదితరులు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారు. దాడికి యత్నించారు. సిబ్బంది ఫిర్యాదుతో సీఐ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా తిరుపతి అలియాస్ వెంకటేశ్ గతంలోనూ కేసులు, నేర ప్రవృత్తిని గుర్తించారు. దీంతో రౌడీ షీట్ ఓపెన్ చేశామని చెప్పారు.

క్రీడల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, అక్టోబర్ 1: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు.. రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన కబడ్డీ, షాట్ పుట్ జాతీయ స్థాయి ఆటల పోటీల్లో పాల్గొని ట్రోఫీ సాధించారు. మంగళవారం కళాశాల ఆవరణలో విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి ప్రశంసా పత్రాలు, మెడల్స్ పొందిన విద్యార్థులను అభినందించారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో రామారావు, లైబ్రరీయన్ రమేశ్, పీడీ సునీత, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

రాజపల్లిలో స్వచ్ఛతా హీ సేవా

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 1: రాజపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో యువశక్తి యాత్ అసోసియేషన్ బాధ్యులు గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ క్రీడా ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఇక్కడ యువ శక్తి యాత్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్, జనరల్ సెక్రటరీ తరుణ్, సభ్యులు ఉన్నారు.

రెడ్డి ఐక్యవేదిక జిల్లా కార్యవర్గం

తెలంగాణచౌక్, అక్టోబర్ 1: తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా నూతన కార్యవర్గాన్ని నగరంలోని ఆర్‌బీవీఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాఘవరెడ్డి, బండ గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, అక్టోబర్ 1: మానేరువాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. చల్లూరు గ్రామానికి చెందిన సదరు ట్రాక్టర్ డ్రైవర్, యజమాని ఇలవేని శ్రావణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కూరగాయ విత్తనాల పంపిణీ

గంగాధర, అక్టోబర్ 1 : ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని కొండన్నపల్లి, న్యాలకొండన్నపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల్లోని 75 మందికి ఐదు రకాల కూరగాయ విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ప్రీతా, కోఆర్డినేటర్ దీప్తి, వెలంగిని, మర్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్, రమేశ్, రూప, స్రవంతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

గంగాధర, అక్టోబర్ 1 : ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన భీమ అజిత్‌కుమార్(28) దుబాయ్‌లో డ్రైవర్‌గా పని చేసి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ఇక్కడ డ్రైవింగ్ పని దొరకకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. గత నెల 29న పురుగు మందును తాగి భార్య శ్రీలతకు సమాచారం ఇచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించగా, చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో ఏఈవోల నిరసన

వీణవంక: చల్లూరు రైతు వేదిక ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఏఈవోలు

హుజూరాబాద్ టౌన్/వీణవంక/ శంకరపట్నం/కరీంనగర్ రూరల్, అక్టోబర్ 1: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను వ్యతిరేకిస్తూ ఏఈవోలు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపు, వీణవంక మండలం చల్లూరు రైతు వేదికల వద్ద, శంకరపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద, కరీంనగర్ రూరల్ మండలంలోని రైతు వేదిక వద్ద భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. చల్లూరులో ఏఈవోలు రాకేశ్, అచ్యుత్, సంగీత, శ్రావణ్, గౌతమి, శంకరపట్నంలో ఏవో వెంకటేశ్, ఏఈవోలు పాల్గొన్నారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

వీణవంక, అక్టోబర్ 1: రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన యార రాజమ్మ (70) పాముకాటుతో మృతిచెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన యార రాజమ్మ సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో పడుకోవాలనుకుంటున్న సమయంలో పాము వచ్చి కాటువేసింది. కుటుంబ సభ్యులు జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 9 గంటల సమయంలో రాజమ్మ మృతిచెందినట్లు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యానగర్‌లో వైద్య శిబిరం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 1: పట్టణంలోని విద్యానగర్‌లో అధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల డెంగ్యూతో ఓ చిన్నారి మృతిచెందగా స్పందించిన వైద్యాధికారులు ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరపీడితులకు రక్త పరీక్షలు చేశారు. మురుగు కాలువలు, వీధుల్లో దోమల మందులు స్ప్రే చేయించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ జరీనా, హెచ్ఈవో విజయేందర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లయ్య, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరల్డ్ వలంటరీ బ్లడ్ డోనర్ డే

విద్